సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,17 డిసెంబర్ 2024
8 పేజీలు

## జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం

### ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు చేసే వారిని ప్రత్యేక చట్టం తీసుకువచ్చి కఠినంగా శిక్షించాలని నర్సాపురం నియోజకవర్గ ప్రెస్‌క్లబ్అధ్యక్ష కార్యదర్శులు ఇజ్రాయెల్, నాయుడు మారుతీ రావు కోరారు. సోమవారం ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆర్డీవో దాసిరాజుకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాడులు చేసి అనంతరం క్షమాపణలు చెప్పటం సరియైన సంస్కృతి కాదని, విధి నిర్వహణలో జర్నలిస్టులు ఏ ప్రాంతానికైనా వెళ్లవచ్చునని అన్నారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ

- తరువాయి 2లో..

### ఐకానిక్ ప్రాజెక్టుగా

# పోలవరంకు గుర్తింపు









- అధికారులు ఇప్పటికే నిర్దేశించుకున్న పనులు కంటే ముందే పనులు పూర్తి చేయాలి
- భూసేకరణ కోసం సమర్ధవంతమైన అధికారిని నియమించడం జరుగుతుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ ఒక ఐకానిక్ ప్రోజెక్ట్‌గా ప్రత్యేక గుర్తింపుతీసుకునిరావాల్సి అవశ్యకతఉందనీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని సమావేశ మందిరంలో మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి, ఇరిగేషన్,మైల్,అనుబంధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి,దిశా నిర్దేశనం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పనులని యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలన్నారు. అందుకు నిర్దేశించిన పనుల విషయం లోను, టైమ్ లైన్స్ లక్ష్యాలను ముందుగా చెయ్యాల్సి ఉందన్నారు. ఈసీఆర్ఎఫ్, డయ ఫ్రమ్ వాల్వ్ పనులను సమాంతరంగా చేపట్టాల న్నారు. ఈసిఆర్ఎఫ్ గ్యాప్1ను డిసెంబర్ 24నుంచి ఫిబ్రవరి 26నాటికి పూర్తి చేస్తామని అధికారులు తెలుపుగా డిసెంబర్ 25 నాటికి పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్యాప్ 2 పనులు డిసెంబర్ 27 నాటికి బదులు ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూసేకరణకి సంబంధించిన మానవవనరులు మంజూరు చెయ్యడం జరుగుతుందని,పర్యవేక్షణా చెయ్యడంకోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 26 జూన్ నాటికి భూసేకరణ సంబంధించి

- తరువాయి 2లో..

## 2026 అక్టోబర్ నాటికి

# 'పోలవరం' ప్రాజెక్ట్ పూర్తి

- చేసేందుకు దశలవారీ లక్ష్యాల కార్యాచరణ విడుదల - పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ళు
- 2025 ఏప్రిల్ నాటికి 16,400 ఎకరాల భూసేకరణ పూర్తికి లక్ష్యం
- ఆర్అండ్ఆర్ 2026 నాటికి పూర్తి చేయాలనీ ప్రణాళిక సిద్ధం - ముఖ్యమంత్రి







**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళు తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయులసమావేశంలోముఖ్యమంత్రి మాట్లాడారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు.ఈ ప్రాజెక్ట్‌ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్రజలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా

- తరువాయి 2లో..

## ఆడపిల్లల విద్యను ప్రోత్సాహించిన మూర్తి రాజు

### ఆయన దాతృత్వం అనుసరణీయం : జిల్లా కలెక్టర్ నాగరాణి





**భీమవరం,మేజర్‌న్యూస్ :** విద్యాదాత, గాంధేయవాది చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ (మూర్తి రాజు) 106వ జయంతి సందర్భంగా సోమవారం జువ్వలపాలెం రోడ్ అడ్డ వంతెన దగ్గర ఆయన విగ్రహం వద్ద విశ్వశాంతి వృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రమం, అల్లూరి సీతారామరాజు సేవా సమితి, జిల్లా సర్వోదయ మండలి సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని. మూర్తి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 110 సంవత్సరాల క్రితమే విద్య ఎంత అవసరమో,మరి ముఖ్యంగా ఆడపిల్లలకు ఎంత అవసరమో గుర్తించి వందలాది విద్యాసంస్థల ను నెలకొల్పినమహనీయుడు,విద్యాదాత, గాంధీయ వాది మూర్తిరాజు మనందరికీ స్ఫూర్తిదాయకమ న్నారు. వినోదబావే భూదానోద్యము పిలుపుకు తృణ ప్రాయంగా వందలాది ఎకరాలభూమిని అందజేసిన గొప్పవ్యక్తి అనికొనియాడారు.ఇటు వంటి దాతృత్వం కలిగి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల వలనే నేడు ప్రతి ఒక్కరికి విద్య చేరువైందన్నారు. అలాగే వృద్ధాశ్రమ లకు కుష్టు వ్యాధి కాలనీలకు స్థలాలు అందించి వారిజీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వీరు68ఉన్నత పాఠశాలలు, 10 జూనియర్, డిగ్రీ కళాశాలు, రెండు పీఈటి కళాశాలు, 5 ఓరియంటల్

- తరువాయి 2లో..

# ఇంధన పొదుపు - భవితకు మదుపు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు వెలుగు నిద్దామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను డిసెంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించడం జరుగుచున్నది. దీనిలో భాగంగా సోమవారం ప్రకాశం చౌక్ నుండి పి.పి రోడ్డు మీదుగా విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయం వరకు విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. తొలుత ప్రకాశం చౌక్ వద్ద ఏర్పాటుచేసిన మానవహారంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇంధన పొదుపుపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రస్తుతం మనం విద్యుత్ వృధా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారమవుతామని ఇంధన ప్రాముఖ్యతను, ఆదా చేయవలసిన విధానాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపుగా వాడటం ద్వారా భవిష్యత్తులో దేశానికి విద్యుత్తు సమస్య లేకుండా చేయవచ్చని అన్నారు. రోజురోజుకూ దేశంలో విద్యుత్ వినియోగం పెరిగిపోతోందని, దీనిని తగ్గించే ఉద్దేశ్యంతో సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మహోద్యమంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సౌరశక్తి వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరుగుతోందని తెలిపారు వ్యవసాయ, గృహ అవసరాలకు సంబంధించి సోలార్ విధానాన్ని వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రమోట్ చేస్తున్నామని తద్వారా విద్యుత్ ఆదా అవుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ అవసరం లేని సమయంలో స్విచ్ ఆఫ్ చేయాల న్నారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడదామని తద్వారా 60 శాతం కు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపిఈపిడిసిఎల్ ఎస్.ఇ ఆలపాటి రఘునాథ్ బాబు, ఈఈలు టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్స్ ఎం.రూన్నీ, భీమవరం ఎన్.వెంకటే శ్వరరావు, తాడేపల్లిగూడెం కె.నరసింహమూర్తి, నరసాపురం కె.మధు మూర్తి, పలువురు డిఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది, వినియోగదారుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 18న విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** సామాన్యుల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడం లక్ష్యం గా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ పనిచేస్తోందని బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్ర రావు పేర్కొన్నారు. సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తరణలో భాగంగా తాడేపల్లిగూడెం లో 55 శాఖను ఈ నెల18న ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ 1916 లో విశాఖపట్నం లో ప్రారంభం అయ్యిందన్నారు. రూ4,243 కోట్లు డిపాజిట్లు, రూ3,386 కోట్లు రుణాలు ,రూ7,630 కోట్లు ఆర్ధిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. 1 లక్షా 9 వేల మంది సభ్యులు తో రూ379 కోట్లు మూలధనం కలిగి ఉన్నామన్నారు.దేశంలో దేశంలో మొదటి15 స్థానాలలో ఉన్నామన్నారు. గత41 సంవత్సరాలలో 2019-20 కోవిడ్ సమయంలో మినహా మిగిలిన అన్ని ఆర్థిక సంవత్సరాలలో 10 నుండి 42 శాతం వరకు డివిడెండ్ సభ్యులకు అందించామన్నారు. డిపాజిట్లు పై అధిక వడ్డీ అందిస్తూ, తక్కువ వడ్డీకి ఋణాలు అందిస్తున్నామన్నారు. సభ్యుల సంక్షేమం కోసం వ్యక్తిగత ప్రమాద భీమా పథకం, వైద్య ఖర్చులు చెల్లించడం, సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం, సభ్యుల పిల్లలకు విద్యా, ప్రతిభా పురస్కారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించిన వారికి 4 శాతం వడ్డీ తిరిగి చెల్లించి ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఆదివారం కూడా బ్యాంక్ సేవలు ఉంటాయన్నారు. శనివారం వారంతరపు సెలవుగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి వివి బిలక్ష్మీ, జోనల్ మేనేజర్ టి. ఆర్. ఠాగూర్, బ్రాంచ్ మేనేజర్ కె.ఎమ్. ఎస్. ఎస్. నారాయణ పాల్గొన్నారు.

# పిల్లలకు సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపేందుకు దేవాలయాల్లో కార్యక్రమాలు

**- సామూహిక వివాహాలు, అక్షరాభ్యాసాల నిర్వహణకు చర్యలు**
**- దేవాలయ భూములు పరిరక్షణకు,**
**లీజు, కౌలు మొత్తాలు వసూలుకు కృషి చేయాలి**



**భీమవరం, మేజర్ న్యూస్:** దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడటంతో పాటు, సకాలంలో కౌలు, లీజు మొత్తాల వసూళ్లకు దేవాదాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దేవాదాయ, ధర్మాదాయ శాఖ రాబడి, ఖర్చు, వనరులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 990 దేవాలయాలు ఉన్నాయని, 741 దేవాలయాలు భూములు కలిగి ఉన్నాయని, 447 దేవాలయాలు కార్యనిర్వాహక అధికారుల పర్యవేక్షణలో నిర్వహించ బడుతున్నాయన్నారు. ఆదాయ, వనరుల ఆధారంగా 6 క్యాటగిరి కింద 12 దేవాలయాలు, 6బి క్యాటగిరి కింద 254, 6సి క్యాటగిరి కింద 724 దేవాలయాలను వర్గీకరించడం జరిగిందన్నారు. దీప, దూప నైవేద్యాలు, అర్చక భృతి క్రింది 104 మందికి నెలకు రూ.15,625 చొప్పున, 113 మందికి రూ.10 వేలు చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు. కౌలు, లీజు, తదితరాలకు డిమాండ్ మొత్తం సుమారు రూ.52,64,57,000 -లుగా ఉందని, నిబంధనల మేరకు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పబ్లిక్ ఆక్షన్ ద్వారా లీజు, కౌలు నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 102 సత్రాలు ఉన్నాయని వాటి ఆదాయ వివరాలు, వ్యవసాయ భూములు ఎన్ని ఎకరాలు, ఎన్ని చెరువులు ఉన్నాయి, ఎంత లీజుకి ఇచ్చారు తదితర వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. కోర్టులో ఉన్న భూములు విలువ విస్తీర్ణం ఎంత, అన్యాక్రాంతం నుండి విడుదల చేయవలసిన భూమి ఎంత తదితర వివరాలను తెలియజేయాలన్నారు. లీజులను పారదర్శకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లాలోని అన్ని దేవాలయాల కార్యనిర్వాహక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐకానిక్ ప్రాజెక్టుగా పోలవరంకు గుర్తింపు

మొదటిపేజి తరువాయి

అన్ని పనులు పూర్తి చెయ్యాలని స్పష్టం చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి చెందిన పనులు, పనుల పురోగతి సంబంధించిన వివరాలు పిపిటి ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన నివేదికను సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రికి స్టేజ్ వారీగా వివరించడం జరిగింది. రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, హౌసింగ్ అండ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.మనోహర్,ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యే లు,ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం

మొదటిపేజి తరువాయి

జర్నలిస్టులపైదాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకఠినచట్టంతీసుకువస్తేనే గానిదాడులుఆగేలా లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వరరావు, కేతనేడి పాండురంగారావు, బాలకృష్ణ, సందీప్, కుమార్, జీవన్, రాజా రమేష్, పండు, చెరుకూరి రాజేష్,దివి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2026 అక్టోబర్ నాటికి 'పోలవరం' ప్రాజెక్ట్ పూర్తి

మొదటిపేజి తరువాయి

లక్ష్యాలను నిర్దేశించుకుని 2026,అక్టోబర్‌నాటికిపూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈసిఆర్ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసర మైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని,కానీ2025,డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసింది గా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ఎఫ్ గ్యాప్ 1పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2పనులు 2027 డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామన్నారు. గాని,ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే,జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్‌లో నీటినిల్వ ఉండేలాచూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు.ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026,జూన్‌లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41.15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23టీఎంసిల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. అందించవచ్చన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధులవస్తేరు.2342కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు.2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి,శాసనసభ్యులు చిర్రి బాలరాజు,డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్నయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రోత్సాహించిన మూర్తి రాజు

మొదటిపేజి తరువాయి

పాఠశాలలను నెలకొల్పిన విద్యా ప్రదాత గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి తద్వారా ఉపాధిని కల్పించారన్నారు. సుమారు 30 సంవత్సరాలు శాసనసభ్యులుగాను, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విద్యా శాఖలకు మంత్రివర్యులుగా వారి సేవలు అనన్యమన్నారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి మాట్లాడుతూ మూర్తిరాజు గాంధేయం నవ భారత నిర్మాణానికి సోపానమని, ఆయన విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నతస్థాయిలో స్థిరపడ్డారని అన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు భూపతిరాజు సత్యనారాయణరాజు, అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు,మాజీ కార్యదర్శి కలిదిండి గోపాలకృష్ణంరాజు, సంఘసేవకులు చెరుకువాడ రంగసాయి, ఉద్దరాజు కాశీవిశ్వనాథరాజు,ఏఎస్ రాజు మాట్లాడుతూ మూర్తిరాజు విద్యా సేవలు అద్వితీయమని, ఆయన మార్గాన్ని అనుసరించాలని, దాతృత్వానికి మారుపేరు మూర్తిరాజు అని కొనియాడారు. ఆయన స్థాపించిన విద్యాలయాల్లో భీమవరంలో కూడా రెండు కళాశాలలు, మూడు హైస్కూల్లు ఉన్నాయని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలోరాష్ట్రక్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి, ఆనంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉద్దరాజుకాశీ విశ్వనాథరాజు, ఏఎస్ఆర్ సేవాసమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, రిటైర్డ్ హై స్కూల్ హెడ్మాస్టర్ వివి రాధాకృష్ణమూర్తి,శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, లైన్ ఇంటర్నేషనల్ సిహెచ్.కృష్ణంరాజు,కంతేటి వెంకటరాజు, కలిదిండి గోపాలకృష్ణంరాజు, భూపతి రాజు సత్యనారాయణ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘం అధ్యక్షునిగా తండ్రి, డైరెక్టర్‌గా కుమార్తె




**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** సాగునీటి సంఘాలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. కొన్ని ఏకగ్రీవం కాగా,మరి కొన్ని వాటిల్లో హెూరాహెూరీ పోటీ జరిగింది. నర్సాపురం, పాలకొల్లు నియోజకవర్గం సంబంధించిన వెలివెల నీటి సంఘం అధ్యక్షులుగా నర్సాపురం మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన రైతు పులకండం వీర రాఘవులు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సంఘం పరిధిలో మొత్తం 12 మంది డైరెక్టర్లు ఉండగా 4పాలకొల్లు నియోజకవర్గం నుండి,8 నర్సాపురం నియోజకవర్గ నుండి ఎన్నిక కావలసివుంది. వీటన్నింటినీ ఏకగ్రీవం చేశారు. వీర రాఘవులు గతంలో మూడుసార్లు వెలివెల నీటి సంఘం అధ్యక్షుడుగా పనిచేశారు.

పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండటంతో గతంలో ఉత్సాహంగా రైతుల సమస్యల కోసంపనిచేసిన రాఘవులను రైతులుతిరిగి ఎన్నుకున్నారు. ఐదవ టిసి సంబంధించి ఎమ్మెస్సీ (ఫిషరీస్) పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న వీర రాఘవులు కుమార్తె పులఖండం ఫణిశ్రీని డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీర రాఘవులు సోమవారం ఆయన నివాసంలో సూర్యప్రతినిధితో మాట్లాడారు. రైతు కుటుంబం నుండి వచ్చిన నాకు రైతుల కష్టాలు తెలుసని కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు, దాళ్వా సాగు సమయంలో వంతుల వారీగా నీటి సరఫరా పై సమగ్ర అవగాహన వుందన్నారు. రైతులకు చేయూతనందించేం దుకు ఏర్పాటు చేసిన నీటి సంఘాలను గత అయిదేళ్లు వైసీపీ ప్రభుత్వం కనుమరుగు చేసిందని అన్నారు.

మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, ముఖ్యంగా ఉన్నత చదువులు చదివినప్పటికీ వ్యవసాయ రంగంలో కూడా అపార అనుభవం కలిగి ఈ ప్రాంతంలో వున్న ప్రతీ పంట కాలువ, మురుగు కాల్వల స్థితి గతుల పై విశేష అవగాహన కలిగిన డా.నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ మంత్రి కావడం మన అదృష్టమని వారి సహకారంతో రైతుల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నీటిపారుదల శాఖ మ ంత్రి డా.నిమ్మల రామా నా యుడు, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తండ్రి కుమార్తెలు ఒకే నీటి సంఘంలో అధ్యక్షులుగాను, డైరెక్టర్ గాను ఎన్నిక కావడంతో బంధువులు, సన్నిహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో 70 ఫిర్యాదుల స్వీకరణ



**పాలకోడెరు,మేజర్‌న్యూస్:** శృంగ వృక్షం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జంగం సూరిబాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై రైతులు భూ యజమానుల నుంచి సుమారు 70 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా సర్పంచ్ సూరిబాబు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు చక్కటి వేదిక అని తెలిపారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సదస్సులోఎంపి టి సిసత్యప్రసాద్ కలిడిందిరామకృష్ణ రాజు డిప్యూటీ తాసిల్దార్ రఘు, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ సూర్యనారాయణ రాజు, ఆర్ఐ రాఘవమూర్తిరాజు ,సర్వేయర్ శ్రీనివాస్ ,వీఆర్వోలు ప్రసాదు,దేవ సహాయం, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు .

## నేటి నుండి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో గల వివిధ అంగన్ వాడి కేంద్రాల్లో ఈనెల 17వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు ప్రత్యేక ఆధార్ నమోదు, నవీకరణ మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 17 ,18 వ తేదీలలో గుండుగొలను నెంబరు రెండు, పూళ్ళ నెంబరు 2, భీమడోలు ఇందిరా కాలనీ, అంగన్వాడీ కేంద్రాలు ఆధార్ నమోదు కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. ఈ నెల 19,20వ తేదీలలో ఆగడాల లంక మెయిన్ , ఎం ఎం పురం మెయిన్ అంగన్ వాడి కేంద్రాలు నమోదు కేంద్రాలుగా సేవలందిస్తాయన్నారు. ఇదేవిధంగా ఈనెల 20వ తేదీన పొలసానిపల్లి నెంబర్ 1 అంగన్వాడి కేంద్రం ఆధార్ నమోదు కేంద్రంగా పనిచేస్తాయని, వీటి కోసం అవసరమైన సిబ్బంది నియామకం జరిగినట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేసిన మహిళా కమిషన్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు బూసి వినీత మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. వన్ స్టాప్ సెంటర్‌కు ఏ విధమైన కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయో, అలాగే బాధిత మహిళలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారనేది అడిగి తెలుసుకున్నారు.అలాగే వన్ స్టాప్ సెంటర్లో తాత్కాలిక వసతి పొందుతున్న మహిళ వివరాలు అడిగి తెలుసుకొని ఆమెతో మాట్లాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. వన్ స్టాప్ సెంటర్‌లో మెయింటైన్ చేస్తున్న రిజిస్టర్స్‌ని, కేసు ఫైల్స్‌ని పరిశీలించారు. బాధిత మహిళలకు ,బాలికలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. ఈ సందర్శన భాగంలో వన్ స్టాప్ సెంటర్, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సి. హెచ్. నిర్మల,ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : ఆర్డీవో దాసి రాజు




**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** జేఎన్టీయూ కాకినాడ పరిధిలోని ఇంటర్ కాలేజ్ ఫుట్ బాల్ (మెన్ )పోటీలు మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్‌కళాశాలలో సోమవారం ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో దాసి రాజు హాజరైమాట్లాడారు.దేశ విదేశాలతో సత్సంబంధాలు మెరుగుపరిచేందుకు, అత్యుత్తమ స్థానానికి చేరుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహద పడతాయనిఅన్నారు. కళా శాల స్థాయినుండి క్రీడలలో నైపుణ్యం సాధించిన ఎంతోమంది అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నారని, చదువుతోపాటు క్రీడాలపై దృష్టి సారించారన్నారు. జేఎన్టీయూపరిధిలోని 17 కళాశాలలకు చెందిన 350 క్రీడాకారులు మొదటి రోజు పాల్గొన్నారు.50 మంది వ్యాయామ ఉపాధ్యాయులుపరిశీలన చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి తదితరులు మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.మంగళవారం సెమీ ఫైనల్స్, ఫైనల్స్ పోటీలు జరుగుతాయని, గెలుపొందిన వారికి అనంతరం బహుమతులు అందజేయబడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## కత్తవపాడు రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** తణుకు నుండి కత్తవపాడు రోడ్ గోతులు పడి అధ్వాన్నంగా తయారైంది. ఈ రోడ్డు సుమారు 13కిలోమీటర్లు ఉంది ఈ రోడ్ ఎన్ని ప్రభుత్వాలు మారినా పూర్తిగా రోడ్డు అభివృద్ధి పనులు జరగలేదు. ఒక సంవత్సరం కొంతదూరం మరో సంవత్సరం మరోకొంత రోడ్డు నిర్మిచడం వలన ఇది వేసేటప్పటి గతంలో వేసిన రోడ్డు పాడైపోతుంది. ప్రస్తుతం ఈరోడ్లో అక్కడక్కడా రోడ్డు నిర్మాణపనులు జరుగుతున్నాయి. ఈ రహదారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వలన అతి స్వల్ప వ్యవధిలో రోడ్లు పాడైపోతున్నాయి. ఈ రహదారిని ఒకేసారి పూర్తిగా వెయ్యాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్ డెస్క్‌ల వితరణ




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సిపిడిసి సభ్యులు ,లయన్స్ ఉపగవర్నర్ డాక్టర్ డి.సుబ్బారావు,లయన్స్ జోన్ చైర్ పర్సన్ డా.డి.సరస్వతి దంపతుల కుమారుడు సూర్య సాకేత్ ఫేస్బుక్ సంస్థలో ఉద్యోగంలో చేరిన సందర్భముగా స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం 15 కంప్యూటర్ డెస్క్‌ల వితరణ చేసారు. ఈ సందర్భముగా కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.గిరిబాబు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అమరజీవి 'పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని డా. డి.సుబ్బారావు దంపతులు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.గిరిబాబులు పొట్టి శ్రీ రాములు చిత్ర పటమునకు పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో హేలాపురి చాలెంజర్స్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.పోలేశ్వరరావు,సెక్రటరీ డా.కె.రాంప్రసీన్,కళాశాల సిపిడిసి సభ్యులు ఎల్.వేంకటేశ్వర రావు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న అక్కినేనికి స్వరాంజలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రముఖ దివంగత చలనచిత్ర నటులు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని ఈనెల 28న స్వరాంజలని నిర్వహిస్తున్నామని అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం సర్ సి ఆర్ రెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని ఘంటసాల స్వరపీటం వ్యవస్థాపక కార్యదర్శి ఎస్ ఎమ్ సుబాని వెల్లడించారు.

ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించి పుర ప్రజలందరూ హాజరుకావాలని కార్యక్రమ నిర్వ హణ కమిటీ కార్యదర్శి మేతర అజయ్ బాబు సీనియర్ సిటిజన్స్ కార్యాల యంలో నిర్వహించబడిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవినేని భాస్కరరావు,డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, పోలవరపు దేవ రత్నాకర్, కొమ్మోజు శ్రీనివాస రావు, ఈటి అర్జున్ రావు, చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ రాజేంద్ర, కూతాడి రమేష్, చానపతి అచ్యుత్, సౌజన్య,పాల్గొన్నారు.

# మానవీయ దృక్పథంతో అర్జీల పరిష్కారం





**– ప్రజా ప్రతినిధుల ద్వారా అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత**

**భీమవరం,మేజర్ న్యూస్ :**జిల్లా కలెక్టరేటు మీ కోసం సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీలు పరిష్కారంకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి చక్కని పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆడిటింగు చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిర్ణీత సమయం లోపుగానే పరిష్కరించాలన్నారు.

– ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 152 అర్జీలు – తాడేపల్లిగూడెం మండలం జగ్గనపేట గ్రామ నివాసి. బేజవాడ పల్లారావు. నా కుమారుడు నమ్మించి నాయింటి తన పేరున వ్రాయించుకున్నాడు. నన్ను చూచుట లేదు సరికదా ఇంటి నుండి వెళ్ళిపోమ్మని కొడుకు, కోడలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. నాకు న్యాయం చేయాలని కోరారు. కాళ్ళ మండలం దొడ్డనపూడి గ్రామ వాసి. కొల్లి వెంకటరావు నా భూమి వెబ్ ల్యాండులో ఉన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించండి. నరసాపురం మండలం సీతారామ పురం గ్రామ నివాసి. మారుబోయిన మహేశ్వర రావు. మా వ్యవసాయ భూముల నుండి ఓయన్ జిసి పైప్ లైనులు వెళ్ళాయి. తగిన నష్టపరిహారం ఇప్పించండి. భీమవరం పురపాలక సంఘ పరిధి నరసయ్య అగ్రహారం నివాసి. బంటుమిల్లి కృష్ణ. భీమవరం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. గణపవరం మండలం అర్ధవరం గ్రామ నివాసి. మంతెన పద్మావతి. మా దగ్గర బంధువులు తక్కువ ధరకు భూమి ఇప్పిస్తానని కొంత నగదును తీసుకున్నారు. నాలుగేళ్లు గడిచినా భూమి రిజిస్ట్రేషన్ జరగలేదు, తిరిగి సొమ్ములు ఇవ్వలేదని విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి.శివనారాయణ రెడ్డి, డియల్డివో వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె. సి. హెచ్. అప్పారావు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులుమేళం దుర్గాప్రసాదు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంతవరకు 132 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

**– ఇంతవరకు అక్కడికక్కడే 196 అర్జీల పరిష్కారం : జెసి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మీ భూమి – మీ హక్కు' పేరుతో శు క్రవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుల నిర్వహణపై జేసీ వివరాలు తెలియజేసారు. జిల్లాలో 28 మండలాల్లో మొత్తం 665 రెవిన్యూ గ్రామాలుండగా ఇంతవరకు 132 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు.సోమవారం నిర్వహించిన 31 రెవిన్యూ సదస్సుల్లో 824 మంది పాల్గొని ఆయా సమస్యలపై 326 అర్జీలను అందజేశారని, వాటిలో 15 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంతవరకు నిర్వహించిన 132 గ్రామ రెవిన్యూ సదస్సులకు 6558 మందీ హాజరై 1613 అర్జీలు ఇవ్వగా వాటిలో అక్కడికక్కడే 196 అర్జీలు పరిష్కరించబడ్డాయన్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం
# రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా రేవు శ్రీనివాస్

**– నియామక పత్రాన్ని అందించిన ముద్దాడ గణేష్ భవాని, వనమాల శ్రీనివాస్**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం సోమవారం పాలకొల్లు ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు,రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాలి శ్రీనివాస్,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిని నూతనంగా ఎన్నుకున్నారు. భీమవరం మండలం, దొంగపిండి గ్రామానికి చెందిన రేవు శ్రీనివాస్ ను రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటన చేశారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని ముద్దాడ గణేష్ భవాని, వనమాల శ్రీనివాస్ రేవు శ్రీనివాస్కు అందజేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాడ గణేష్ భవాని మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆశీస్సులతో, సంఘ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై .నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు యలగాల నూకనమ్మ, రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ సూచనలు, ఆశీస్సుల మేరకు ఈ నియామకం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ పార్టీలు, నామినేషన్ వర్క్ లలోను, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నూతనంగా నియమితులైన, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రేవు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా తనకు బాధ్యతలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తారని, 175 నియోజకవర్గాలలో ప్రచార కమిటీని బలోపేతం చేసి, సంఘాన్ని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, కోరుకొండ సుబ్బారావు నీలంశెట్టి సత్యప్రసాద్ వింజరపు శంకరం, తమ్మిరి వెంకటేశ్వరరావు, దొంగ రాంబాబు, ఉప్పల పు శ్రీనివాస్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోలవరంలో చంద్రబాబును కలిసిన కొత్తపల్లి




**నరసాపురం,మేజర్ న్యూస్ :** పోలవరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సోమవారం చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటన చేసిన విషయం తెలిసిందే.

## ఇరగవరం, అర్జునుడిపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సులు



**ఇరగవరం మేజర్ న్యూస్ :** ఇరగవరం, అర్జునుడిపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దార్ కె.సుందర్రాజ్ తెలిపారు. ఇరగవరం నుంచి 10,అర్జునుడు పాలెం 9ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. భూసంబంధిత పిర్యాదులు,పాస్ పుస్తకాలు మంజూరుకు కొన్ని దరఖాస్తు లు అందినట్లు చెప్పారు. వీటిని త్వరలో పరిస్కరిష్టమని తెలిపారు కార్యక్రమంలో డిప్యూటీ తాహిసీల్దార్ బీ.మాలతి, రిసర్వే రెవిన్యూ ఇన్ స్పెక్టర్ పోతురాజ్, వి ఆర్ ఓలు, వి ఆర్ ఏ లు పాల్గొన్నారు.

## హౌసింగ్ రుణం ఇప్పిస్తానని బ్యాంక్ మేనేజర్ మోసం : ఆర్డీవోకు ఫిర్యాదు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** హౌసింగ్ మార్ట్ గేజ్ లోన్ ఇప్పిస్తానని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ జ్యోతిర్మయి మోసం చేశారని తనకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణానికి చెందిన గాడి శివ గౌరీ ఆర్డీవో దాసిరాజుకు ఫిర్యాదు చేశారు. సోమవారంప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ ఫిర్యాదు అందించారు. తన ఇంటి పై మార్ట్ గేజ్ లోన్ నిమిత్తం నరసాపురం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ మేనేజర్ జ్యోతిర్మయి దగ్గరకు వెళ్లానని ఆమె మీ అకౌంట్లో 75000 లోన్ పర్పస్ చూపించాలి అని అన్నారని ఆ అమౌంట్ ఉంటే లోన్ అవుతుంది అని చెప్పారని ఫిర్యాదులో తెలిపారు.

తన ఆర్థిక పరిస్థితి బాగోకపోయిన వెంటనే 75000 అకౌంట్ లో వేశానని తెలిపారు . మూడు రోజుల తర్వాత ఎకౌంటు బ్లాక్ అయిందని బ్యాంకు కి వెళ్లి అడగగా ఇన్సూరెన్స్ నిమిత్తం కట్టానని బ్యాంకు మేనేజర్ తెలిపారని గౌరీ చెప్పారు. బ్యాక్ మేనేజర్ కు డాక్యుమెంట్స్ అన్ని సబ్మిట్ చేశానని గౌరీ తెలిపారు. 3 నెలల పాటు లోన్ కోసం బ్యాంకు చుట్టూ తిరగానని,ఈనెల 13 వ తారీఖున బ్యాంకు మేనేజర్ని వెళ్లి కలవగా లోన్ అవ్వదు అని చెప్పి ఉద్దేశపూర్వకంగా మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 22 వినతులను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# పోలవరం ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించండి

**– సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**



**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గంలో నెలకున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పోలవరం సందర్శనకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు.

– వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ – పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని వేలేరుపాడులో మరో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

బుట్టాయగూడెంలో ఉన్న ఎమ్మార్ఎస్ లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటికే 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు ఐటీడీఏ పిఓ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విపరీతమైన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో గల వేలేరుపాడులో మరో ఈ ఎం ఆర్ ఎస్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని ఎంపీ విన్నవించారు.

**– ప్రత్యామ్నాయ కాలనీ ఏర్పాటు చేయండి –**తరచూ వరద ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్న వేలేరుపాడు మండలం కమ్మరిగూడెంలోని 220 కుటుంబాలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబుకు ఎంపీ విజ్ఞప్తి చేశారు. 2024 జులైలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, 2018 నాటి వర్షాల సందర్భంగా పోటెత్తిన వరదలతో కమ్మరిగూడెం ముంపునకు గురైందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

**– పెద్దవాగు సమస్య పరిష్కరించండి –** 2024లో పరీవాహక ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పోటెత్తిన వరదలతో అశ్వారావుపేట మండలం కుందవల్లి గ్రామం వద్ద పెదవాగుపై నిర్మించిన మధ్యతరగతి ఇరిగేషన్ ప్రాజెక్ట్ డ్యామ్ ఎర్త్ బండ్ కోతకు గురికావడంతో డ్యాంలోని ఎర్త్ బండ్, పార్పెట్ వాల్, చూట్ డ్రెయిన్లు దెబ్బతిన్నాయని, భవిష్యత్తులో ఆకస్మిక వరదల్లో డ్యామ్‌కు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు రూ.175 కోట్ల అంచనా వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం స్పిల్‌వే సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కుల నుంచి 1.08 లక్షల క్యూసెక్కులకు పెంచడం ద్వారా అక్కడ అదనంగా 5 వెంట్లు ఏర్పాటు చేయాలని, పెదవాగు ప్రాజెక్టును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా ప్రకటించాలని ప్రతిపాదించారని తెలిపారు.

**– పోలవరం బాధితులను ఆదుకోండి –**పోలవరం మండలం టేకూరు ఆర్అండ్ఆర్‌సమస్యలు,గృహనిర్మాణం,పునరావాస గ్రామాలకు బస్సులు,ఆసుపత్రి సౌకర్యాలు, దేవరగొందిలో (ప్రగడపల్లి) ప్యాకేజీలో విడుదల చేయాల్సిన మిగిలిన సొమ్ము, ఇళ్ల స్థలాలు,భూమి లేని పేదలకు సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 2015లో 1787 కుటుంబాలకు అధికారులు ఇచ్చిన హామీల అమలు కోసం 2016లో పోలవరం ప్రాజెక్ట్ కోసం ఖాళీ చేయబడిన 7 (ఏడు) గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని,పోలవరం పంచాయతీలోని పునరావాస గ్రామంలో 190ఇళ్లు నిర్మించారని,మంజూరైన జాబితాలో 17మందిపేర్లను చేర్చాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.

# మండల మహిళా సమైక్య నూతన పాలకవర్గం ఏకగ్రీవం : ఏపీఎం రాజ శేఖర్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల మహిళా సమైక్య నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎంపిక జరిగినట్లు ఏపీఎం దయాల రాజ శేఖర్ తెలిపారు. మండల మహిళా సమైక్య కార్యాలయంలో సోమవారం మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం ఏపీఎం దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల సమైక్య అధ్యక్షురాలు కోటా శిరీష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య నూతన అధ్యక్షురాలిగా గోళ్ళ శాంత కుమారి (ఈదర),కార్యదర్శిగా సయ్యద్ బషీర్(అగిరిపల్లి), కోశాధికారిగా పామర్తి శివ రేవతి (తోటపల్లి), ఉపాధ్యక్షురాలుగా సుంకర కరుణ కుమారి (అగిరిపల్లి),సహాయ కార్యదర్శిగా బొడ్డు ప్రవలిక (ఈదులగూడెం),ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతన మండల సమైక్య పాలకవర్గ సభ్యులను టిడిపి నాయకులు చిట్నేని శివరామకృష్ణ, ఎస్.ఎస్.బాబు, ఆరేపల్లి శ్రీనివాసరావు, దొండపాటి ఏసు పాదం, ఏపీఎం దయాల రాజశేఖర్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్ర మంలో 43 గ్రామ సంఘం ప్రెసిడెంట్లు,వివోఏ లు,స్త్రీనిధి మేనేజర్ ఎం.గోపి,సీసీలు దివ్య, హుస్సేన్ బి,లక్ష్మి, రజిత, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపులు !



పాలకొల్లు,మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికలు జరిగి ఆరు నెలలు కావొస్తుంది, ఎన్డీఏ కూటిమే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంగతి విధితమే,పలు నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు, తెలుగుదేశం పార్టీ, బిజెపి,జనసేన పార్టీలో ఉన్న చోటా నాయకులకు వివిధ శాఖలలో నామినేటెడ్ పదవులు భర్తీ కాకపోవడంతో కలత చెందుతున్నారు, సముచిత గా మూడు పార్టీలకు న్యాయం జరిగేలా పదవులు ఇవ్వాలని కొందరు కోరుతున్నారు,

పాలకొల్లు శాసనసభ్యులు మంత్రిగా బిజీగా ఉండడంతో ఈ భర్తీ ప్రక్రియకు ఆలస్యం జరుగుతున్నట్లు కొందరు చోటా నాయకులు గుసగుసలాడుతున్నారు, ప్రధానంగా ఏఎంసి చైర్మన్ పదవి టిడిపికి దక్కుతుందని పలువురు అనుకుంటున్నారు

ఈ రేసులో కోడె విజయభాస్కర్ ఎప్పటినుండో తెలుగుదేశం పార్టీకి అండదండగా ఉండి పనిచేస్తున్నారని, ఆయనకి ఎక్కువ అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది, శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం విషయానికొస్తే 15 సంవత్సరాల క్రితం కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం ఇచ్చేవారని, తరువాత తెలుగుదేశం, కాంగ్రెస్, వైసిపి పార్టీలలో తూర్పు కాపు సామాజిక వర్గానికి

ఈ పదవులు దక్కుతూ వచ్చాయి, శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం చైర్మన్ పదవి అప్పటి ఎమ్మెల్యే అల్లు సత్యనారాయణ హయాంలో కాపు సామాజిక వర్గానికి చెందిన మండెల వెంకట కృష్ణారావుకు దక్కింది, అప్పటినుంచి ఇప్పటివరకు ఆర్యవైశ్య సామాజికవర్గానికి పెద్దపీట వేస్తూ ఆ పదవి వారికే ఇస్తున్నారని పలువురు అనుకుంటున్నారు.

## ఏపిపియస్సి డిపార్టెంటు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**– అధికారులకు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ఆదేశం**





**భీమవరం,మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా కలెక్టరేటు మీకోసం సమావేశ మందిరంలో ఏపిపియస్సి డిపార్టెంటు పరీక్షల నిర్వహణపై పోలీసు, విద్యుత్తు, వైద్యశాఖ, ఏపీయస్ ఆర్టీసీ, పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులు, లైజన్ అధికారులు, ఏపిపియస్సి అసిస్టెంటు సెక్రటరీ యస్.యస్.షరీఫ్, ఏ ఎస్ ఓ కె.ఎస్.ఎస్.అనిల్ కుమార్‌లతో సమావేశం నిర్వహించారు. ఏపిపియస్సి నిర్వహించే డిపార్టెంటు పరీక్షలు నవంబరు 2024కు సంబంధించి డిసెంబరు 18 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు జరగనున్నాయని జిల్లా రెవిన్యూ అధికారి తెలిపారు. భీమవరం డియన్ఆర్ కాలేజీ అటానమస్ కాలేజీలో డిసెంబరు 18 వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఉదయం, సాయంత్రం జరగనున్నాయని, డిసెంబరు 20, 22 తేదీలు ఉదయం, సాయంత్రం డియన్ఆర్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజీ కాలేజీలో జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 20 తేదీ ఉదయం, సాయంత్రం, తాడేపల్లిగూడెం శశి ఇనిస్ట్యూటు ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగు కాలేజీ, డిసెంబర్ 22వ తేదీ మధ్యాహ్నం ఒక్క పూట మాత్రమే శ్రీ వాసవి ఇంజనీరింగు కాలేజీలో డిపార్టెంటు పరీక్షలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించు సమయం ఉదయం 10 గం.ల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 3 గం.ల నుండి 5 గం.ల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా సమయం కంటే గంట ముందు పరీక్ష కేంద్రంకు రావాలన్నారు. అభ్యర్థులు ఏపిపియస్సి జారీ చేసిన హాల్ టిక్కెట్టుతో పాటు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.పరీక్ష కేంద్రాలకు 200 మీటర్లు దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి జిరాక్స్ మిషన్లు దగ్గరలో ఉన్న మూసివేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంటు సెక్రటరీ ఎస్.ఎస్. షరీఫ్, ఏ.ఎస్.ఓ.కే.ఎస్.అనిల్ కుమార్, పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులు లైజన్ అధికారులు,రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలోని పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** సోమవారం భీమవరం పట్టణంలోని వంశీకృష్ణ పార్క్, ఆదర్శనగర్, నరసయ్య అగ్రహారం ఏ ఆర్ కె ఏ స్కూల్ వద్ద,హౌసింగ్ బోర్డులో ఉన్న మూడు పార్కులను మరియు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఆహ్లాదకరంగా సుందరీకరణ పనులు చేపట్టుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, విశాఖపట్నం నుండి వచ్చిన ఆర్క్ టెక్చర్ తులసి రామ్, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి పర్యటించి పరిశీలి ంచారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భీమవరం పట్టణ సుందరీ కరణలో భాగంగా పార్కులను ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయుటకు ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని విశాఖపట్నం నుండి వచ్చిన సి.ఎస్.ఎఫ్ ఆర్క్ టెక్చర్ తులసి రామ్‌తో చర్చించడం జరిగిందన్నారు. పార్కుల అభివృద్ధి పరచుటకు అవసరమైన ప్రాథమిక అంశాలను తయారు చేసి అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి శాఖల అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామచం ద్రారెడ్డి, సి ఎస్ ఎఫ్ ఆర్కిటెక్చర్ తులసిరామ్, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథ్ రావు, హౌసింగ్ బోర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు సరి పిడకల రామారావు, కార్యదర్శి జ్ఞానపాటి మధుసూదన రావు, తదితరులు ఉన్నారు.

# రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలు తొలగించిన సత్యవరపు శ్రీనివాస్




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ముళ్ళపొదల వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి సొంత ఖర్చులతో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించిన వంకవారిగూడెం గ్రామానికి చెందిన సత్యవరపు శ్రీనివాసును గ్రామస్తులు పరిసర గ్రామాల గిరిజనులు అభినందించారు. మండలంలోని వంకవారి గూడెం గ్రామానికి చెందిన సత్యవరపు శ్రీనివాస్ ఓ సాధారణ వ్యక్తి. జీలుగుమిల్లి నుండి వంక వారి గూడెం గ్రామం వెళ్లే రహదారి వెంట సుమారు పది గ్రామాలకు గిరిజనులు ప్రయాణం చేస్తుంటారు. అయితే జీలుగుమిల్లిలోని జాతీయ రహదారి నుండి వంకవారి గూడెం వైపు వెళ్లే రహదారికి రెండు పర్లాం గులు మేర ఇరువైపులా రేగిచెట్లు, కంచివిత్తనం చెట్లు, పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోయి రహదారిని మూసేసింది. వాహనాల పైన ప్రయా ణం చేసేటప్పుడు ముళ్ళపొదలు చీరుకు పోయి ప్రమాదాలు జరుగుతు న్నాయని శ్రీనివాస్ తెలిపారు. గతంలో సూర్య దినపత్రికలో కథనం వచ్చిందని అప్పుడు అధికారులు పట్టించుకుంటారని చూసామని అన్నారు. అధికారులు చేయాల్సిన పనులు చేపట్టకపోవడంతో తానే జెసిబి ని తీసుకొచ్చి సొంత ఖర్చులతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి శుభ్రపరిచినట్లు సత్యవరపు శ్రీనివాస్ తెలిపారు. శ్రీనివాస్ చేసిన మంచి పనిని స్థానిక గిరిజనులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ఇటువంటి పనులు చేపడితే ప్రజలకు ఇబ్బందులు ఉండవని పలువురి హితువు పలికారు. రహదారికి ఇరువైపులా చెట్లు పెరగడం వలన వాహనాలు వచ్చే సమయంలో తప్పు కునేందుకు అవకాశం లేక పలుమార్లు ప్రమాదాలకు గురైనట్లు గిరిజనులు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు వెళ్లే రహదారులను ఉపాధి హామీ పథకం ద్వారా ముళ్ళపొదులుతొలగింపుచేసి శుభ్రంచేసేలా కృషిచేయాలని కోరుతున్నారు.

# అథ్లెటిక్ మీట్‌లో సెయింట్ థెరిస్సా విద్యార్థుల ప్రతిభ



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఈనెల13, 14 వ తేదీల్లో రాజమహేంద్రవరంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారిచే నిర్వహించబడిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అథ్లెటిక్ మీట్లో స్థానిక సెయింట్ థెరెసా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. సెయింట్ తెరెసా క్రీడాకారులు మూడు విభాగాలలో బంగారు పతకాలు, 9 విభాగాలలో వెండి పతకాలు, 4 విభాగాలలో కాంస్య పతకాలు సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ పి మెర్సీ తెలియజేసారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మరియా క్రిష్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల, వ్యాయామాధ్యాపకులు, విభాగాధిపతి డాక్టర్ పిఎం సెలియన్ రోజ్, అధ్యాపకురాలు కే శ్యామలను, క్రీడాకారులను అభినందించారు.

## పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి : కమీషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలో నూరుశాతం పన్ను వసూళ్లపై సంబంధిత సిబ్బందిదృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్య అన్నారు. సోమవారం సచివాలయ, పురపాలక సంఘ సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడువు ముగుస్తున్న తరుణంలో చెల్లింపులు సకాలంలో లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పట్టణంలోని అన్ని వార్డులకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. అందులో భాగంగా పన్ను వసూళ్లు విషయమై వార్డు సచివాలయ సిబ్బందికి అవగాహనతోపాటు ఆస్తిపన్ను,తాగునీటి పన్ను వసూళ్ల వేగం పెంచాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నిర్మల కుమారి,ఆర్ఐ నానాజీ, బిల్‌కలెక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న గోపురంలో ధనుర్మాస పూజలు




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థానము నందు ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, కార్యనిర్వహణ అధికారి బిందుకోట వీర వెంకట సత్యనారాయణ శంకర్ పర్యవేక్షణలో నిర్వహిoచారు, ఆలయ అర్చకులు పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు, అనేకమంది మహిళ భక్తులు, పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు, అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

# దళిత గ్రామాన్ని కాపాడండి మహాప్రభో - మరియ రుద్రవరం గ్రామస్థుల గోడు



**కలిదిండి, మేజర్ న్యూస్,** కలిదిండి మండలం సానారుద్రవరం శివారు మరియ రుద్రవరం గ్రామంలోని రి.సర్వే నెం.403 నుండి 407 వరకు 24 ఎకరాల్లో 14 ఎకరాలు ఆక్వాజోనుకు అనుమతి ఇవ్వబడింది. కానీ ఈ 14ఎకరాలు కూడా స్కాడెడ్ లాండ్ ( చెరువులు త్రవ్వడానికి ఎటువంటి అనుమతులు లేని భూమి) ఈ మేర మిగతా భూమిని కలిపి ఏక చెరువు త్రవ్వడానికి వైసిపికి చెందిన ఒక నాయకుడు త్రవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిని గమనించిన గ్రామస్తులు వ్రాతపూర్వకంగా జిల్లా అధికారులు నుండి గ్రామ స్థాయి అధికారులు వరకు అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ దళిత గ్రామంలో సుమారు 200 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈ గ్రామానికి తూర్పు దిశగా పంటకాలువ, ఉత్తర దిశగా పెద్ద కాలువ, పడమర దిశగా చెరువులు కాగా దక్షిణం వైపు ఉన్న పైన ఉదాహరించిన ఈ భూమిని చెరువుగా మార్చిన ఎడల ఈ దళిత గ్రామం ముంపుకు గురై ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఈ చిన్న పాటి దళిత గ్రామంలో అంగన్వాడీ, ఎలిమెంటరీ స్కూలు, చర్చి మరియు దేవాలయం కలవు కాబట్టి అధికారులు వెంటనే స్పందించి సదరు భూమిని త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా నిలిపి వేయాలని గ్రామస్థులు తమ గోడును విన్నవించారు. ఒకవేళ మాకు అన్యాయం జరిగితే రాష్ట్రంలో ఉన్న దళిత నాయకులను రప్పించి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామస్థులు తెలిపారు.

## సర్పంచ్ రహీమా బేగం,హసేన దంపతులచే ప్రత్యేక పూజలు




**భీమడోలు,మేజర్‌న్యూస్:** పొలసానిపల్లి గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోరుతూ సర్పంచ్ దంపతులు షేక్ రహీమా బేగం హసేన, పారిశ్రామికవేత్త షేక్ హసేన దంపతులు నాగేంద్ర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. ముగిసిన సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగేంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిగా గ్రామ స్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏర్పాట్లను కమిటీ సభ్యులు కోటశ్రీనివాసరావు,కోటశంకరం,కోటదుర్గారావు పర్యవేక్షించారు.

# టిడిపి ఇంచార్జ్ రామరాజుతో నీటి సంఘం అధ్యక్షులు భేటీ



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నర్సాపురం నీటి సంఘం అధ్యక్షులు పెదపాటి శాంతరాజు, రుస్తుం బాధ నీటి సంఘం అధ్యక్షులు అందే రామకృష్ణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం రామరాజు నివాసంలో కలసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి నాగేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో అభయ రక్షక మహిళా దళం గస్తీ చర్యలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అభయ రక్షక మహిళా దళం సభ్యులు సోమవారం బస్టాండు పార్కులు పబ్లిక్ ప్లేసులలో ఆకతాయి వేధింపులకు బాలికలు గురికాకుండగా గస్తీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు,ఏలూరు,నూజివీడు,జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గస్తీ నిర్వహణ చేపట్టారు. మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా మహిళలపై వేధింపులకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ.మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ. డయల్ 112 సర్వీస్ ద్వారా పది నిమిషాల్లో బాధితులకు సత్వర రక్షణ ప్రత్యేక దళం బాధితులకు మద్దతు అందించి మహిళా సిబ్బంది ప్రజలకు భరోసా కల్పించారు.

# పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీలత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులతో ప్రసంగిస్తూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన మహా దేశ భక్తుడని విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి స్వాతంత్ర ఉద్యమం కొరకు పోరాడిన దేశం నాయకులు గురించి తెలుసుకోవాలని, మరియు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాట్లు నాయకుల త్యాగాలు మరువలేనివని ప్రతి విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. వయసు ప్రిన్సిపాల్ డి ఉదయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు నిర్వహించిన స్వాతంత్రాన్ని వివరించారు. బి వేదాంతం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గొప్ప దేశ భక్తుడని ఆయన మరణం తరువాత రాష్ట్రం ఏర్పడిందని వివరించారు. రాజనీతి శాస్త్రం అధ్యాపకులు ఉమాశంకర్ మాట్లాడుతూ గాంధీయ వాది అయినా పొట్టి



శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్షలో అమరుడయ్యాక ఆంధ్ర రాష్ట్రం 19 53 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర దేశ అభివృద్ధిలో యువత పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

## యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు హార్టికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ రేఖ



**బుట్టాయగూడెం,మేజర్న్యూస్ :** శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని వెంకట రామన్న గూడెం హార్టికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ రేఖ స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ తోటలో సమగ్ర యాజమాన్యం మరియు ఫెర్తిగేషన్ పై సోమవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ డాక్టర్ రేఖ మాట్లాడుతూ ఫెట్టిగేషన్ పద్ధతిలో నెలకు ఒక సారి 5కేజీ ల యూరియా,3 కేజీ ల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 5కేజీల మురేట్ ఆఫ్ పోటాష్ 2.5 కేజీ మెగ్నీషియం సల్ఫేట్ 1 కేజీ బోరన్ డ్రిప్ ద్వారా అందజేయాలని తెలియజేశారు. మొక్క మొదలు దున్నకూడదని అబాలిషన్ చేయలన్నారు. 2-4డి , 245టీ వాడ కూడద న్నారు. కలుపు నివారణకు.40 -50 ఆకులు ఉంచి ఆకులు కత్తిరించా లని ఆమె తెలిపారు. దిగుబడి నీటి యాజమాన్యం పై ఆధారపడతాయని నీటి కొరత ఉంటే ఎక్కువ ఆకులు రాకపోవడం,గెలలు ఎక్కువ వచ్చి దిగుబడి తగ్గిపోతుందన్నారు.మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. అధికారుల సూచనలు సలహాలు తీసుకొని ఎక్కువ దిగుబడి సాధించేలా చూసుకోవలసిన బాధ్యత రైతులపై ఉందన్నారు. హార్టికల్చర్ ఆఫీసర్ నవీన, 30 మంది రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సైనికులంత గొప్పవారు

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో కదీడ్రల్ చర్చి ఫాదర్ ఐ.మైకేల్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దేశానికి రక్షణ నిస్తున్న సైనికులు మాదిరిగా సమాజంలో సేవల ందిస్తున్న జర్నలిస్టులు గొప్ప వారని ఆర్సిఎం ఏలూరు కదీడ్రల్ చర్చ్ ఫాదర్ ఐ.మైకేల్ అన్నారు. ఇండోర్ స్టేడియం ఎదుటవున్న విమెన్స్ క్లబ్ హాల్లో జర్నలిస్టుల సెమీ క్రిస్మస్ వేడుకలకు ఫాదర్ మైకేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయనకు జర్నలిస్ట్ నాయకులు జి.ఎస్ వీఎన్ రాజు కిషోర్ రియాజ్ మత్తేబాబి, విక్టర్ విజయ్ కుమార్, సంజయ్, దాసు,మిల్టన్ నరేంద్ర, దారం నాని, సున్నా సుధీర్ ,రత్న కుమారి స్వాగతం పలికారు. ఫాదర్ మైకేల్ మాట్లాడుతూ సమాజంలో సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు.

విధి నిర్వహణలో జర్నలిజం కత్తి మీద సాము అయినప్పటికీ సమాజ అభివృద్ధి భద్రత భవిష్యత్తు లక్ష్యంగా సేవలందిస్తున్న జర్నలిస్టులను అభినందించారు అనంతరం జర్నలిస్ట్ నాయకులతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి జర్నలిస్టు సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఏసుక్రీస్తు దీవెనలతో జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను జర్నలిస్ట్ నాయకులు ఘనంగా సత్కరించారు.

## వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడిగా గాదిరాజు రామరాజు నియామకం





భీమవరం,మేజర్న్యూస్: భీమవరం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం సోమవారం శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి గ్రంధి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేసిన తరువాత జరగడం వల్ల ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, వేంద్ర వెంకటస్వామి, మేడిది జాన్సన్, గుడూరి ఉమాబాల, కామన నాగేశ్వరరావు, చినిమిల్లి వెంకట్రాయుడు, కోడే యుగంధర్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, మాణిక్యాలరావు, జెడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కమిటీల నియామకంపై విస్తృతంగా చర్చించారు. సీనియర్ నాయకుడు డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు మాట్లాడుతూ, ప్రజల్లో పార్టీపై నమ్మకం పదిలంగా ఉందని, గత ఎన్నికల్లో సాధించిన విజయాలు ఇందుకు సాక్ష్యమని తెలిపారు. నాయకుల మార్పు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదని, కార్యకర్తల బలం, నిబద్ధతదే అసలు ఆస్తి అని పేర్కొన్నారు. భీమవరం పట్టణ వైఎస్ఆర్ సిపి నూతన అధ్యక్షుడిగా గాదిరాజు రామరాజును నియమించారు.

ఆయన నియామకాన్ని కార్యకర్తలు హర్షాతిరేకాలతో స్వాగతించారు. రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రామరాజు, ఈ పదవిని ఎంతో సమర్పణా భావంతో స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ, 'పార్టీలో ఎప్పుడూ పదవులను ఆశించలేదన్నారు.కాగా ఈ సమావేశం భీమవరం వైఎస్ఆర్ సిపిలో కొత్త ఉత్సాహం నింపింది. పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన గాదిరాజు రామరాజు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనమండలి చైర్మన్ రామరాజుకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

## రైలు ఢీకొని ఎపిఎస్పి కానిస్టేబుల్ మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రామేశ్వరపు.మధు బాబు ఎ/41సి గొల్లయిగూడెం, ఏలూరు అనే అతను కాకినాడ ఎపిఎస్పి యందు పిసి నెం:4263గా పని చేస్తున్నాడు. మృతుడు సెలవుపై ఇంటికి వచ్చి తిరిగి, నిన్నటి రోజు తన డ్యూటీకి వెళ్లే నిమిత్తం ఏలూరులోని చైతన్య కాలేజీ వద్ద ఉన్న కాలిబాట నందు నడుచు కుంటూ మార్గమధ్యలో ఉన్న రైలు పట్టాలు దాటుచూ రాత్రి ప్రమాదవశాత్తు రైలు నెం 17250 కాకినాడ నుంచి తిరుపతి వెళ్ళు రైలు బండిఢీ కొనడంతో మృతి చెందాడు. ఏలూరు రైల్వే ఎస్ఐ పి. సైమన్ కేసు నమోదు చేశారు. ఏలూరు ఆసుపత్రిలో పోస్టుమార్టం అయిన అనంతరం మృత దేహాన్ని మృతుని రక్త బంధువులకు అప్పగించారు.

## పోలవరం రెవెన్యూ సదస్సులో 10 ఆర్జీలు



**చాట్రాయి,మేజర్ న్యూస్** మండలంలో సోమవారం పోలవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు. నిర్వహించారు. రెవెన్యూ సదస్సులు లొ సర్వే కోసం 2.పట్టాదారు.పాస్ బుక్ కోసం.8. ప్రజలనుండి ఆర్జీలు వచ్చాయని తాసిల్దార్ ప్రశాంతి పేర్కొన్నారు ఈ రెవెన్యూ సదస్సులో మాజీ సర్పంచ్. మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరిడి చిట్టిబాబు పలువురు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారం ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం ధ్యేయంగా, ప్రభుత్వం మీ భూమి -మీ హక్కు పేర నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల సేవలను వినియోగించుకోవాలని, రెవెన్యూ సదస్సుల భీమడోలు ప్రత్యేక అధికారి, బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఆర్.నాగమణి కోరారు. అంబర్పేట గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి 15 వినతులు రాగ, వాటిలో నాలుగు వినతులను తక్షణమే పరిష్కరించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమారి తెలిపారు.కార్యక్రమంలో సర్వేయర్ ధర్మారావు,గ్రామ రెవెన్యూ అధికారులు ప్రభాకరరావు,రాణి పాల్గొన్నారు.

## దోమలు బాబోయ్ దోమలు

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజల ఆవేదన చెందుతున్నారు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంది, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ వార్డులో చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది, ఒకపక్క డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో కనీసం మున్సిపాలిటీ శానిటేషన్ విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదని అలాగే శీతాకాలంలో మలాథిన్ స్మోక్ పాగింగ్ మిషన్ ఉపయోగించకపోవడంతో దోమల సంచారం విపరీతంగా పెరిగిపోయింది, రోడ్లపై ప్రజలు సంచరించడానికి భయపడుతున్నారు తేనె పట్టుల దోమలు శరీరంపై ఘాట్లు వచ్చే విధంగా రక్తం తోడేస్తున్న మున్సిపల్ అధికారులకు పట్టినట్లు వ్యవహరించడం దారుణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






# చంద్రబాబుకు ఘన స్వాగతం

## - తొలుత గ్యాప్ 1 పనులు పరిశీలించిన సిఎం



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం లభించింది. అధికారులతో కలిసి ముందుగా గ్యాప్ 1 పనులను పరిశీలించి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాప్ – 2 పనులు, డయాఫ్రమ్ పనులను పరిశీలించారు. ఆయా ప్రదేశాలలో ప్రాజెక్ట్ పనులపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనలను ముఖ్యమంత్రి పరిశీలించారు. రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధ కృష్ణయ్య (చంటి), కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,డిఐజి జి.వి.జి అశోక్ కుమార్,జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి,మెగా కంపెనీ డైరెక్టర్ సిహెచ్ సుబ్బయ్య, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభృతులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.











